ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 28-03-2026 సంపుటి : 1 సంచిక :279 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-


# ప్రైవేట్ బస్సు అగ్నికి ఆహుతి



**- తెలుగు రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు దిగ్భ్రాంతి - 14 మంది సజీవ దహనం - 28 మందికి తీవ్ర గాయాలు, వారిలో పలువురి పరిస్థితి విషమం మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం - విషమంగా ఉన్న వారిని ఒంగోలు జీజీహెచ్కు తరలింపు - టిప్పరు ఢీ కొన్న బస్సు - టిప్పర్ డీజిల్ ట్యాంక్ పేలడంతో ఒక్కసారిగా మంటలు - మహిళలు, చిన్నారులు కూడా మృతుల్లో ఉండటం మరింత విషాదం - ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ,, సీఎం చంద్రబాబు సహా పలువురు దిగ్భ్రాంతి - సంఘటనా స్థలం పరిశీలించిన హోంమంత్రి అనిత, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి -మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా కేంద్రం నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్ గ్రేషియా**



తెల్లవారుతున్న వేళ... మరో రెండు, మూడు గంటల్లో గమ్యస్థానానికి చేరుకుంటామనేలోపే.. బతుకులు తెల్లారిపోయింది... అగ్నికీలల రూపంలో మృత్యువు కబళించింది. నిద్రలో ఉన్నవాళ్లు నిద్రలో ఉన్నట్టే సజీవ దహనమైపోయారు... ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నంలో మరికొందరు బస్సు అద్దాల మధ్య ఇరుక్కుని తగలబడిపోయారు.మార్కాపురం జిల్లా రాయవరం దగ్గర గురువారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 14 మంది సజీవ దహనం కాగా, మరో 28 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు.



## అన్ని రాష్ట్రాల సీఎంలతో రేపు మోదీ సమావేశం

**పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది.**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ (గురు వీశీఎఱ) మార్చి 27న వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. పేజి 2లో ▶



## ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం


అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ద దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్దాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. పేజి 2లో ▶



## సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయి.. కంగారుపడొద్దు



పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో యూరియా కొరత ఏర్పడే అవకాశం ఉందని వ్యవసాయ ఆధారిత దేశాల్లో ఆందోళన నెలకొంది. దీనిపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా లోక్‌సభలో స్పందించారు. ఎరువులపై యుద్ధ ప్రభావం పడకుండా రైతుల అవసరాలకు తగ్గట్టు సరఫరా చేస్తాం అని మంత్రి హామీ ఇచ్చారు. "ముడిసరకుల దిగుమతి విషయంలో ఒక్క దేశం పైనే ఆధారపడకుండా పలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాం. ఈ విషయంలో ఇప్పటికే అనేక దేశాలతో భారత్ సుదీర్ఘకాలానికి ఒప్పందాలు చేసుకుంది. ఔషధాల తయారీ కోసం ఇతర దేశాల నుంచి ముడిసరకు దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం" అంటూ జేపీ నడ్డా లోక్‌సభలో వివరించారు.పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. ఎరువుల ఎగుమతులపై చైనా ఆంక్షలు పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇటీవల కేంద్ర మంత్రివర్గం సమావేశమైంది. ఇందులో నిత్యావసరాలు, ఎరువుల సరఫరా గురించి చర్చించినట్లు సమాచారం.



## అంజన్న లేని రామాలయం!

ఏ ఆలయంలో చూసినా శ్రీరాముడికి ఎడమ వైపు సీతమ్మ దర్శనమిస్తారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం కనపర్తి గ్రామంలోని ఆలయంలో మాత్రం రాములవారికి కుడి వైపు సీతమ్మ కొలువుదీరారు. ఇక్కడ హనుమంతుడి విగ్రహమే ఉండదు. ఈ వైవిధ్యమైన ఆలయం 14వ శతాబ్దం నాటిది. శ్రీరాముడు ఈ ప్రాంతానికి వచ్చేనాటికి ఆంజనేయుడితో పరిచయం లేనందువల్లే హనుమంతుడి ప్రతిమ లేదని స్థలపురాణం తెలుపుతోంది. ఈ ఆలయాన్ని బాగుచేయాలని 2018లో ప్రాచీన కట్టడంగా ప్రభుత్వం గుర్తించింది.

## సవాళ్ల సమయంలోనే నాయకత్వ పటిమ బయటపడుతుంది

**పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపును ఏపీ స్వాగతిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్ల సమయంలో నాయకత్వ పటిమ బయటపడుతుందన్నారు. క్లిష్టపరిస్థితుల్లో దేశానికి స్థిరత్వం కల్పిస్తున్న మోదీ నేతృత్వం దేశానికి ఓ వరమన్నారు. " అనేక దేశాలు ఇంధన ధరల భారం ప్రజలపై మోపుతున్నాయి.**



భారత్ మాత్రం ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటోంది. ఇది ఎన్డీయే ప్రభుత్వ ప్రజా ప్రాధాన్యానికి నిదర్శనం" అని చంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వం: లోకేశ్

పెట్రోల్, డీజిల్‌పై సుంకాలు తగ్గించిన ప్రధానికి ఏపీ మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలపై భారం పడకుండా ప్రధాని తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఎక్సైజ్ సుంకం లీటర్ పెట్రోల్‌పై రూ.10, డీజిల్‌పై పూర్తిగా రద్దు చేసినట్లు చెప్పారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే నిరూపించుకుందని అన్నారు.

## తితిదేకు రూ.1.70 కోట్లకుపైగా విరాళాలు

తిరుమల తిరుపతి దేవస్థానానికి గురువారం రూ.1.70 కోట్లకుపైగా విరాళాలు వచ్చాయి. శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు ది చెన్నై షాపింగ్ మాల్ అధినేత మద్రి వెంకటరెడ్డి.. మద్రి రిటైల్ సంస్థ పేరిట రూ.కోటి విరాళం అందించారు

# సంపాదకీయం

## ఉన్నత విద్యకు 'కొత్త' గ్రహణం

ఉన్నత విద్యా వ్యవహారాల నిర్వహణకు విశ్వవిద్యాలయాల నిధుల సంఘం(యూజీసీ) స్థానంలో ఒక కొత్త సంస్థను ఏర్పాటు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం పూనుకున్నది. ఆ సంకల్పంతోనే 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్' (వీబీఎస్ఏ) బిల్లును ప్రతిపాదించింది. యూజీసీ మాజీ సభ్యుడుగా ఆ ఉన్నత విద్యా సంస్థ రద్దుకు నేను ఒక్క కన్నీటి బొట్టు కూడా కార్చను. ఎందుకని? యూజీసీ ఒక విఫల వ్యవస్థ. విద్యావేత్తలేకాదు, విధాన రూపకర్తలు సైతం ఈ విషయమై ఏకాభిప్రాయంతో ఉన్నారు. అయితే జాతీయ నూతన విద్యా విధానం (ఎన్‌పీఏ)--2020 వాగ్దానం చేసినట్టుగా యూజీసీ స్థానంలో ఒక నూతన నియంత్రణ వ్యవస్థగా వీబీఎస్ఏ ఆవిర్భవిస్తే దానికి నేను సంతోషంగా మద్దతునిస్తాను. ఎన్‌పీఏ వాగ్దానం చేసిన సంస్థ ఎలా ఉంటుందో కూడా ఒకసారి గుర్తుచేస్తాను: 'వ్యవస్థలో నిరోధ సమతౌల్యాలను వ్యవస్థీకరించి, ప్రయోజనాల సంఘర్షణను సాధ్యమైనంతగా తక్కువ స్థాయిలో ఉంచుతూ అధికారాల కేంద్రీకరణను రూపుమాపే స్వతంత్ర, సాధికార సంస్థ ఒకటి ఉన్నతవిద్యా వ్యవస్థకు అత్యవసరం'.విచారకరమైన విషయమేమిటంటే ప్రస్తుతం పార్లమెంటు స్థాయీ సంఘం పరిశీలనలో ఉన్న ప్రతిపాదిత వీబీఎస్ఏ బిల్లు ఎన్‌పీఏ దార్శనికతకు విరుద్ధంగా ఉన్నది. కొత్త నియంత్రణ నిర్మాణం అధికారాల కేంద్రీకరణకు దోహదం చేసేదిగా ఉన్నది. ఇది ఉన్నత విద్య కేంద్రీకరణ, అధికార యంత్రాంగం పెరుగుదల, ఉన్నత విద్య వాణిజ్యీకరణకు దారి తీసేదిగా ఉన్నది. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రస్తుత యూజీసీ వ్యవస్థకంటే రాబోయే వీబీఎస్ఏ వ్యవస్థ మరింత అధమమైనది. ఉన్నత విద్య సమున్నత లక్ష్యాల పరిపూర్తికి అది దోహదం చేయగలదని భావించడం ఒక భ్రమ మాత్రమే. 2010--13 సంవత్సరాల మధ్య యూజీసీ గౌరవ సభ్యుడిగా ఉన్న కాలంలో దేశ ఉన్నత విద్యా వ్యవహారాల నిర్వహణ ఎలా ఉంటుందో, అవి ఎలా నిర్దేశితమవుతాయో చాలా దగ్గరగా పరిశీలించే అవకాశం నాకు లభించింది. యూజీసీ ఒక అవినీతికర, అసమర్థ సంస్థ. ప్రయోజనాల సంఘర్షణ కూడా యూజీసీలో ముమ్మరంగా ఉన్నది. యూజీసీకి బాధ్యత వహించే విద్యావేత్తలు కేంద్ర ప్రభుత్వంలోని ఒక మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ నుంచి ఫోన్ వస్తే చాలు, ఎంతో విధేయంగా లేచి నిలబడి మరీ మాట్లాడడం పరిపాటి. ఇది నమ్మవలసిన నిజం. యూజీసీ స్వయం ప్రతిపత్తి అనేది కాగితాలకే పరిమితమైన విషయం.

యూజీసీలో మొట్టమొదటి అధికారిక ప్రయోజనాల సంఘర్షణకు మార్గదర్శకాలను ఆమోదింపజేయడం ఆ సంస్థ గౌరవ సభ్యుడిగా నేను సాధించిన ఏకైక విజయం. వాటి ప్రకారం, యూజీసీ కమిటీల సభ్యులు తమకు ఏవైనా సంభావ్య ప్రయోజన వైరుధ్యాలు ఉంటే వాటిని ప్రకటించాలి. తమకు భాగస్వామ్యం లేదా ప్రమేయమున్న సంస్థలకు సంబంధించిన నిర్ణయాల నుంచి వైదొలగాలి. అయితే నేను ప్రవేశపెట్టిన ఈ విధానమే నన్ను యూజీసీ నుంచి తొలగించేందుకు దారితీసింది! రాజకీయ క్రియాశీలత అన్న ఆరోపణపై నన్ను తొలగించారు. చెప్పవచ్చినదేమిటంటే యూజీసీ వ్యవస్థ ఉన్నతస్థాయి నుంచి సకల అధర్మాచరణలతో భ్రష్టుపట్టిపోయింది. దాన్ని పై నుంచి కింది దాకా సర్వసమగ్రంగా సంస్కరించవలసిన అవసరమున్నది.

ఇది నా ఒక్కడి అభిప్రాయం మాత్రమే కాదు. 2009లో ప్రొఫెసర్ యశ్‌పాల్ నేతృత్వంలోని ఒక కమిటీ కూడా ఇటువంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేసింది. 'భారతదేశంలో ఉన్నత విద్య పునరుద్ధరణ, పునరుజ్జీవనం' పేరిట ఉన్న ఆ నివేదికను ప్రస్తుత సందర్భంలో చదవడం సత్ఫలితాల నివ్వగలదు. ఉన్నత విద్య ఒక వ్యాపార సరుకుకాదని, అది ఒక ప్రజా ప్రయోజనమని ఆ నివేదిక పేర్కొంది. విశ్వవిద్యాలయం ప్రాథమిక ఉద్దేశం జ్ఞాన సృష్టి, విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించడం, ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహించడమని స్పష్టం చేసింది. ఉన్నత విద్యారంగం లాభాపేక్షతో నడిస్తే ఆ సమున్నత లక్ష్యాలను సాధించలేమని యశ్‌పాల్ కమిటీ అభిప్రాయపడింది. ఉన్నత విద్యారంగంలో ప్రమాణాలు నాణ్యమైనవిగా ఉండాలంటే ప్రభుత్వం నిధులు ఉదారంగా అందించాలని, విద్యా వ్యాపారీకరణ, విద్యా ప్రమాణాల పతనాన్ని అరికట్టేందుకు కఠినమైన నియంత్రణ ఉండాలని నివేదిక సిఫారసు చేసింది.

ప్రస్తుత వీబీఎస్ఏ బిల్లు ప్రతిపాదనలు యశ్‌పాల్ కమిటీ సిఫారసులకు విరుద్ధంగా ఉన్నాయి. ఈ బిల్లు చట్టంగా అమలులోకి వస్తే మూడు ప్రతికూల పరిణామాలు ఏకకాలంలో సంభవిస్తాయి: ఉన్నత విద్యా సంస్థలు స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోతాయి; బోధనా సిబ్బందికి విద్యా సంబంధ స్వేచ్ఛ కొరవడుతుంది; ఉన్నత విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం తగ్గిపోతుంది. ఇవి ఉన్నత విద్య ప్రజా ప్రయోజనాలను నెరవేరుస్తాయా? సామాజిక న్యాయానికి దోహదం చేస్తాయా? సమాధానాలు స్పష్టమే.

ఉన్నత విద్యా వ్యవస్థకు సంబంధించి కొత్త శాసన నిర్మాణంగా ఉద్దేశించినప్పటికీ వీబీఎస్ఏ బిల్లు నిజానికి 2018లో పార్లమెంటులో ప్రవేశపెట్టిన భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్‌ఈసీఐ) కొత్త అవతారమే, సందేహం లేదు. హెచ్‌ఈసీఐ బిల్లు శాసనంగా రూపుదాల్చినప్పుడు అధికారాలు కేంద్రీకృతమై ఉన్నత విద్యావ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని, నిధుల లభ్యతను కోల్పోతుందని విద్యావేత్తలు, విద్యార్థిలోకం, రాజకీయ పక్షాల నుంచి తీవ్ర భయాందోళనలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ఆ బిల్లును ఉపసంహరించుకోక తప్పలేదు. అధికారాల కేంద్రీకరణ సమస్య గురించి నేటి కొత్త బిల్లు పట్టించుకోలేదు. పైగా అదే లక్ష్యాన్ని -- అధికారాల కేంద్రీకరణ-- సాధించేందుకు మరింత సంక్లిష్ట సంస్థలను సృష్టించింది. సర్వాధికార హెచ్‌ఈసీఐకు బదులుగా మూడు వేర్వేరు సంస్థల -- రెగ్యులేటరీ కౌన్సిల్, అక్రిడిటేషన్ కౌన్సిల్, అకడమిక్ స్టాండర్స్ కౌన్సిల్-- ను పర్యవేక్షించే వీబీఎస్ఏ అనే సర్వోన్నత సంస్థ ఉనికిలోకి రానున్నది. అయితే అధికారాల కేంద్రీకరణ అనే మౌలిక లక్ష్యంలో ఎటువంటి పట్టు విడుపులు లేవు. ఆ మాటకొస్తే ఇది గతంలో కంటే మరింత దృఢతరమైనది. నాలుగు కీలక విషయాలలో ఈ మార్పును స్పష్టంగా చూడవచ్చు.

మొదటిది: ఈ కొత్త సంస్థల --జాతీయ విద్యా నియంత్రణ మండలి, జాతీయ అక్రిడిటేషన్ కౌన్సిల్, ఉన్నత విద్యా నిధుల మండలి, సాధారణ విద్యా మండలి-- వ్యవస్థకు ఎటువంటి స్వతంత్ర ప్రతిపత్తి లేదు. ఇవి వేర్వేరు విభాగాలే కానీ స్వతంత్రమైనవి కావు. వీబీఎస్ఏ, అది పర్యవేక్షించే మూడు సంస్థలు నిర్మాణ పరంగా ఒకే విధమైనవి. సంస్థ చైర్మన్‌ను, సభ్యులను పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే నియమిస్తుంది. రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు ప్రాతినిధ్యం వహించేవారిని కూడా కేంద్ర ప్రభుత్వమే నియమిస్తుంది. తన ఇష్టానుసారం చైర్మన్, సభ్యులను తొలగించే అధికారం, మొత్తం కమిషన్‌ను కొనసాగించడం లేదా రద్దు చేసే అధికారం కేంద్రానికి ఉన్నది. తమ రాజకీయ యజమానుల తరఫున కొంతమంది ఐఏఎస్ అధికారులు వీబీఎస్ఏ వ్యవహారాలను నియంత్రిస్తారు.రెండోది: ఉన్నత విద్యావ్యవస్థ నియంత్రణ 'సులభంగా, పటిష్ఠంగా' ఉంటుందని నూతన విద్యా విధానం--2020 ఇచ్చిన హామీకి విరుద్ధంగా వీబీసీఏకు బలవంతంగా జోక్యం చేసుకునే అధికారాలను కల్పించారు. గతంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు గానీ, మరే ఇతర ఉన్నత విద్యా నియంత్రణ సంస్థకు గానీ ఇటువంటి అధికారాలు లేవు. తన పర్యవేక్షణలోని మూడు సంస్థల సిఫారసుల మేరకు ఉన్నత విద్యా సంస్థలు, వాటి నిర్వాహకులను శిక్షించేందుకు, ఒక డిగ్రీకి గుర్తింపును రద్దు చేసేందుకు, ఒక కళాశాల లేదా ఒక విశ్వవిద్యాలయాన్ని మూసివేయాలని ఆదేశించేందుకు వీబీసీఏకు సంపూర్ణ అధికారాలు ఉన్నాయి.

మూడోది: సమాఖ్య నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడమనేది వీబీఎస్ఏ బిల్లులోని ఒక ప్రధాన ప్రతికూల అంశం. బహుశా అది దాని అత్యంత చెడ్డ లక్షణమని చెప్పవచ్చు. ఇప్పటికీ అత్యధిక విద్యార్థులు ఉండే ఉన్నత విద్యా సంస్థలకు నిధులు మంజూరు చేస్తూ వాటి వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు వీబీఎస్ఏను నడపడంలో ఎటువంటి ప్రమేయం ఉండదు. 15 మంది సభ్యులలో ఒక స్థానానికి ఏటా ఒకరిని ఎంపిక చేయడం మినహా మరెలాంటి ప్రవేయానికి ఆస్కారం లేదు. ఇది కూడా వీబీఎస్ఏ ఆధ్వర్యంలోని మూడు సంస్థలకూ వర్తించదు. 2018 బిల్లు ఒక బలహీన సంప్రదింపుల వేదికను సమకూర్చింది. కేంద్ర విద్యామంత్రితో పాటు రాష్ట్ర ఉన్నత విద్యా మండళ్ల

## కవిత కొత్త పార్టీ తెలంగాణ ప్రజా జాగృతి

నిజామాబాద్,: తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తూ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన సొంత రాజకీయ పార్టీని ప్రకటించేందుకు సిద్ధమయ్యారు. తన రాజకీయ ప్రస్థానానికి పునాది వేసిన నిజామాబాద్ వేదికగానే ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించబోతున్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించే అధికారిక సమావేశంలో 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో కొత్త పార్టీని ఆమె ప్రకటించనున్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకల తేదీని కూడా అదే వేదిక నుంచి వెల్లడించేందుకు సర్వం సిద్ధమైంది. రాబోయే నెలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పార్టీ జెండా, అజెండా , పార్టీ గుర్తును ప్రజల ముందుకు తీసుకురావాలని కవిత భావిస్తున్నారు. ఈ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పెద్ద ఎత్తున చేరికలు ఉండేలా ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశారు. కేవలం పార్టీ ప్రకటనకే పరిమితం కాకుండా, కవిత రాబోయే ఎన్నికల్లో ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే అంశంపై కూడా ఈ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గతంలో నిజామాబాద్ ఎంపీగా ఐదేళ్ల పాటు పనిచేసిన అనుభవం ఉండటంతో, అదే పార్లమెంట్ పరిధిలోని బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆమె బరిలోకి దిగుతారని రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

కవిత ఈ కొత్త ప్రస్థానాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకోవడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలలో ఒక్కసారిగా గుబులు మొదలైంది. ముఖ్యంగా బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వంటి నేతలు కవిత నిర్ణయంతో ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. కవిత వెంట ఎంతమంది కీలక నేతలు నడుస్తారు, ఎంతమంది మాజీ ఎమ్మెల్యేలు ఆమె పార్టీలో చేరతారనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదిగే లక్ష్యంతో వస్తున్న ఈ కొత్త పార్టీ, భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ఏ విధంగా మారుస్తుందో వేచి చూడాలి.

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్–డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్?వసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.తద్వారా రాష్ట్రంలో భూవివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నాకూడా ప్రజా కోణంలోనే ఉంటుందన్నారు. ఒక క్లిక్ తో రైతులకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా చాలా సులువుగా, సులభతరంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావలసిన సమాచారం లభిస్తుందన్నారు. అదేవిధంగా ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమాచారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలతోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్ పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సంబంధిత అధికారుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యూటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్దాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ పక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు. ధరణి పోర్టల్‌లో 36 మాడ్యూల్స్ ఉండగా భూభారతి పోర్టల్‌లో ఒకే ఛాప్టర్ కింద తీసుకువచ్చామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎన్ఐసి అధికారులు పాల్గొన్నారు.

## విద్య, పేదల వైద్యం మాకు అత్యంత ప్రాధాన్యాంశాలు: సీఎం రేవంత్‌రెడ్డి

విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

## బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

దిల్లీ: ఏపీలోని మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బస్సు ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం అత్యంత విషాదకరమని మోదీ అన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు.

### సిఎంతో సామాజిక కార్యకర్త నిఖిల్ డే బృందం భేటీ

తెలంగాణ శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ప్రముఖ సామాజిక కార్యకర్త నిఖిల్ డే బృందం కలిసింది. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను నిఖిల్ డే ప్రశంసించారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో చేపడుతున్న ప్రజా వాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయికి తీసుకెళ్ళేందుకు ఈ భేటీలో సమాలోచనలు జరిగాయి. అందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.రాజస్థాన్ ప్రభుత్వం చేపడుతున్న జన్ సూచన పోర్టల్ తరహాలో తెలంగాణ లోనూ 'ప్రజా సూచన పోర్టల్ ' ఏర్పాటు చేయాలని చర్చ జరిగింది. వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలకు సంబంధించిన వివరాలను ఒకే చోటఈ పోర్టల్ లో అందుబాటులో ఉంచుతారు. ఐటీ శాఖ ద్వారా ఈ పోర్టల్ ను అభివృద్ధి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ గిగ్ వర్కర్స్ బిల్ ను నిఖిల్ డే ప్రశంసించారు. ఈ బిల్ దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు దాన కిషోర్, వి. శేషాద్రి, బి. అజిత్ రెడ్డి,

## ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం !

మొదటిపేజీ తరువాయి

ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్ధానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా–ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్ధాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷–లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హొర్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.

## మార్కాపురం మృతులకు కేబినేట్ సంతాపం

:ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ కేబినెట్ భేటీలో చర్చించారు. మృతుల కుటుంబాలకు మంత్రివర్గం ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా బస్సు ప్రమాద బాధితులకు ఏపీ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బస్సు ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్కాపురం మండలం రాయవరం సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 14 మంది సజీవ దహనం అయ్యారు. ప్రైవేటు బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 14 మంది చనిపోగా.. 21 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రులకు తరలించారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## అన్ని రాష్ట్రాల సీఎంలతో రేపు మోదీ సమావేశం

మొదటిపేజీ తరువాయి

**ఆ సీఎంలు దూరంగా..**

వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు (ూాంంవఎశ్రీఎ జుశ్రీవమ్‌ఱశీఅం) జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని–సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం.ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలున్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## బస్సు కండిషన్‌పై ముందే హెచ్చరించిన ప్రయాణికులు

ప్రమాదం నేపథ్యంలో కీలక విషయం వెల్లడైంది. బస్సు కండీషన్‌పై అందులోని ప్రయాణికులు ముందుగానే ఆందోళన వ్యక్తం చేశారు. కండీషన్ సరిగా లేదని డ్రైవర్‌తో చెప్పారు. దీంతో బస్సు సిబ్బంది యర్రగొండపాలెం వద్ద గంటసేపు నిలిపి మరమ్మతులు చేశారు. అనంతరం బయల్దేరిన కొంత సమయం తర్వాత మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘోరం జరిగిపోయింది. బస్సు డ్రైవర్‌ను అధికారులు విచారిస్తే స్టీరింగ్ స్ట్రక్ అయిందని చెప్పినట్లు తెలిసింది.

# శీలంవారిపల్లి లో ఘనంగా

## సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు







**– భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన కదిరి బ్రదర్స్**

గాయత్రి వార్తలు

మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా కోదండ రామస్వామి దేవస్థానం నందు శుక్రవారం సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు ఈ సందర్భముగా స్వామివారి ఆశీస్సులతో కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జ్ఞాపకార్థం కుమారులు కదిరి ప్రకాష్ రావు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, కదిరి పార్థసారథి, కదిరి బాలకృష్ణ కుటుంబ సభ్యులు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ఆవరణం ఉదయం నుంచే పండుగ వాతావరణంతో కళకళలాడింది. శ్రీరామనవమి వేళ నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం గ్రామం మొత్తాన్ని ఆధ్యాత్మిక కాంతులతో నింపింది. దేవాలయ ప్రాంగణం పూలతో, రంగురంగుల తోరణాలతో, విద్యుద్దీపాల వెలుగులతో శృంగారభరితంగా మెరిసింది. ఆలయ ప్రాంతం వివిధ



గ్రామాల నుండి భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అభిజిత్ లగ్నం సమయంలో వేద పండితుల మంత్రోచ్చారణలతో కళ్యాణ మండపంలో శ్రీరామ–సీతల విగ్రహాలను అద్భుతంగా అలంకరించి, పుష్పాలతో, పట్టు వస్త్రాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. స్వామివారి దివ్య రూపం చూసేందుకు తరలివచ్చిన భక్తులు కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా ఆస్వాదించారు. తలంబ్రాల కార్యక్రమం ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచింది. వేద పండితులు ప్రతి మంత్రోచ్ఛరణ లో శ్రీరాముని సీతాదేవి యొక్క దివ్య గుణాలను అద్భుతంగా వర్ణిస్తూ వాటి అర్థాలను భక్తులకు వివరిస్తూ కళ్యాణోత్సవాన్ని మరింత కమనీయంగా స్వామివారి కళ్యాణాన్ని భక్తులు తిలకించి కళ్యాణం సాక్షాత్కారాన్ని లోకానికి పరిచయం చేసినట్లుగా భావోద్వేగ వాతావరణం నెలకొంది. తాళంబ్రాల చల్లి స్వామివారి దంపతులకు నిర్మలమైన ప్రతీకగా నిలిచింది. గ్రామం నుండే కాకుండాచుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం నిండిన భక్తజన సమూహం "జై శ్రీరామ" నినాదాలతో ఆలయ ఆవరణమంతా మార్మోగించింది. ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నారు. కళ్యాణ అనంతరం సీతారాముల తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నూతన రామాలయం నిర్మిద్దాం

**– కొండిశెట్టి వెంకటరమణయ్య**



గాయత్రి వార్తలు

ఎస్సీ కాలనీలో నూతన రామాలయ నిర్మాణమునకు బిజెపి సారథ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం ఉంటుందని బిజెపి జిల్లా ప్రశిక్షణ మహాభియాన్ కోకన్వీనర్ మరియు జిల్లా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కో కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య అన్నారు మండల కేంద్రంలోని సి ఎస్ పురం ఎస్సీ కాలనీలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం భక్తులు విభిన్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. 40 సంవత్సరాల క్రితం రామాలయం నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో తిరిగి ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపేందుకు అరుగును ఏర్పాటు చేసి భక్తిపూర్వకంగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి చిత్రపటాలతో ప్రత్యేక పూజలు చేశారు. పూజ అనంతరం స్థానికులకు వడపప్పు – పానకం తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, వాతావరణమంతా ఆధ్యాత్మికతతో నిండిపోయింది. రామాలయ నిర్మాణం పట్ల ప్రజల్లో కనిపించిన ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కొండిశెట్టి వెంకటరమణయ్య హాజరై ముందు దీపజ్యోతి ప్రజ్వలించి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూఎస్సీ కాలనీలో రామాలయ నిర్మాణం కోసం బీజేపీ పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఆధ్యాత్మికంగా, సామాజికంగా ఉపయోగపడే ధార్మిక నిర్మాణాలకు ప్రాధాన్యమిస్తున్నది. త్వరలో ఈ ఆలయ నిర్మాణ అవసరమైన మద్దతు అందేలా కృషి చేస్తామన్నారు ఈ సందర్భంగా కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి అధ్యక్షులు గ్రంధి హేమ సుందరం, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట సత్యం, మండల బిజెపి అధ్యక్షులు పాశం రామకృష్ణ, పెనుమాల నారమ్మ, సంగిశెట్టి పేరయ్య, లక్ష్మీరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జాజం చిన్న సుబ్బయ్య, దమ్ము మాలకొండయ్య, దమ్ము ఏమయ్యా, మాదినేని రామయ్య, రెబ్బ సౌదయ్య, దెబ్బ నారాయణ, దుర్గ ప్రసాద్, ఆ ప్రాంత ఎస్సీ కాలనీవాసులు పాల్గొన్నారు

# హనుమాన్ భజన సంఘ ఆవరణలో సీతారాములవారి కళ్యాణం.





వసంత నవరాత్రి వేడుకల్లో భాగంగా కనిగిరి హనుమాన్ భజన సంఘ ఆవరణలో సీతారాములవారి కళ్యాణం వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగినవి. నిర్వాహకులు గట్టుపల్లి మల్లికార్జునరావు వారి ఆధ్వర్యంలో కళ్యాణం వేడుకలు జరిగినవి. వేకువజామునుండి పూజా కార్యక్రమం తో పాటుగా మొదటగా సుందరకాండ పారాయణం పామూరు గ్రామానికి చెందిన వశి స్టులు వారైన ఇసుకపల్లి వెంకటేశ్వర్లు సుందరకాండ విశిష్టతను గురించి తెలిపారు. అదేవిదంగా యాగ్ నీకులు కనిగిరి గ్రామానికి చెందిన పవన్ అనిల్ కుమార్ వారి నియంత్రణలో మరియూ కల్యాణ యాగ్ నీకులు మర్రిపూడి గ్రామానికి చెందిన గంద్రకోట శ్రీనివాస్ వారి పర్యవేక్షణ లో సీతారాములవారి కళ్యాణం బాజా భజస్త్రీల మధ్య కన్నులపండుగగా జరిగింది. కళ్యాణం ఉభయం దాతలుగా నేరెళ్ల చిరంజీవి వారి సతీమణి సుప్రియ వారలు భక్తి శ్రద్ధ లతో స్వామివారి కళ్యాణం పూజలు నిర్వహించారు. చక్రాల హరి ప్రసాద్ చంద్ర శేఖర్ బురుగా రవికుమార్ వారి కుటుంబం సుందరకాండ పారాయణం విశిష్టతను తెలియ చేయుచు పూజా కార్యక్రమం లో నిమగ్నం అయ్యారు. సీతారాములు అభిషేక వ్రతం లో పుట్లూరి ఈశ్వర్ రెడ్డి ధర్మపత్ని సులోచన విష్ణు వర్ధనరెడ్డి విశ్రాంత ఆర్ టీ ఓ తొండపి మళ్ళినాధుడు ధర్మపత్ని పద్మావతి వారలు పూజా కార్యక్రమం ను జయప్రదం చేసారు. కళ్యాణం మరియూ పట్టాభిషేకం ను గానుగపాటి విజయశ్రీనివాస్ ధర్మపత్ని శ్యామల వారలు మునగనూరి సుబ్రహ్మణ్యం సుబ్బారావు వారలు స్వామివారి సేవలో నిమగ్నం అయ్యారు. కనిగిరి నియోజక వర్గ పరిధిలో హనుమాన్ భజన సంఘం అంటే గొప్ప విశిష్టత నెలకొని వున్నది. ముఖ్య పనులమీద వెళ్ళు చున్న భక్తులు స్వామి వారి వేప చెట్టును తాకినాయెడల ఆయురారోగ్యాలతో ఐశ్వర్యం మరియూ అభివృద్ధి తో వారి కుటుంబం నిత్యం కళ కళ లాడుతూ ఉండడం అనేది అనాది నుండి ఒక ప్రత్యేకత సంతరించుకొని ఉండడం నిదర్శనం గా చెప్పవచ్చును. 56సం. క్రిందట కీర్తిశేషులు గట్టుపల్లి వెంకటరంగయ్య విశ్రాంత ఉపాధ్యాయులు చక్రాల సుబ్రహ్మణ్యం వారలు హనుమాన్ భజన సంఘ వ్యవస్థాపకులుగా కనిగిరి పట్టణంలో ఘనత సాధించారు. ఈ రోజు వరకు వారసులు రీత్యా వారి కుటుంభం స్వామి వారి కృపా కటాక్షములతో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా చేయుచున్నారు.

# సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న .. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



గాయత్రి వార్తలు

మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో శ్రీ రామనవమి పండుగ సందర్భంగా శ్రీ. కోదండరామస్వామి 41వ కళ్యాణ మహోత్సవంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. శ్రీసీతారామ లక్ష్మణ, ఆంజనేయ స్వామీ వార్లను కదిరి బాబురావు దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో కదిరి ప్రకాశ్ రావు , కదిరి పార్థసారధి, రక్షిత ఫార్మసి కంపెనీ అధినేత చందనా రామేశ్వర రావు,కదిరి రమణయ్య,సర్పంచ్ షేక్ బుజ్జి, టి బాబురావు, మాజీ ఎంపీటీసీలు మునగల నారాయణ రెడ్డి,మూరం కాశిరెడ్డి ,ఇరగని చలపతి, మునగల సుధాకర్ రెడ్డి,శీలం మాధవ రెడ్డి,గోను చంద్రశేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కొట్టే శ్రీను,కదిరి శివ, నేమాజీ,గ్రామస్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లూరు మండలంలో పలు పరామర్శలలో వైసిపి ఇన్చార్జ్ బుర్రా. మధుసూదన్ యాదవ్



నెల్లూరు జిల్లా కల్చరల్ వింగ్ జిల్లా అధ్యక్షులు కంపరాజు సాంబశివరాజు అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటిదగ్గర ఉన్న సాంబశివరాజును బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మధుసూదన్ యాదవ్ పరామర్శ అనంతరం సాంబశివరాజు తుది శ్వాస విడిచారు ఆయన మరణం పార్టీకి తీరని లోటని, ఆవేదన మిగిలించిందని ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. ఆయన విడిచి వెళ్లిన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సాంబశివరాజు ఆత్మకు ఆ భగవంతుడు శాంతిని కలుగచేయాలని ఆకాంక్షించారు. స్వర్ణాజిపురం గ్రామ వాస్తవ్యులు పాలిచర్ల. చిట్టిబాబు, సోని, చైతన్య కుమార్, అవంతిక, మద్దిరాల బుజ్జమ్మ అనువారలు ఈ మధ్యకాలంలో ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స అనంతరం కోలుకొని ఇంటికి వచ్చారు వారిని బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించినారు. స్వర్ణాజిపురం గ్రామ వాస్తవ్యులు జలదంకి ఏసేబు, కొత్తపేట వాస్తవ్యులు జాజుల శ్రీను అనువారులు హార్ట్ ఎటాక్ తో మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ధైర్య వచనాలు తెలిపారు.

# సీతారాముల చిత్రపటాలను పంపిణీ కార్యక్రమంలో కదిరి ప్రకాష్ రావు



గాయత్రి వార్తలు

మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కదిరి రత్నం కుమారుడు శివ ప్రత్యేకంగా తయారు చేయించిన శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి చిత్రపటాల మెమెంటోలను శుక్రవారం గ్రామస్తులతో కలిసి కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల చైర్మన్ కదిరి ప్రకాశరావు గ్రామంలోని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరామనవమి పండుగ సందర్భంగా కదిరి శివ స్వామి వారి చిత్రపటాల మెమెంటోలను 160 మంది కుటుంబ సభ్యులకు గ్రామంలోని ప్రతి కుటుంబానికి అందజేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో దాత కదిరి శివ, కొట్టే వెంకట కొండయ్య, కంటే వేణు, మద్దుల మాధవ , గ్రామస్తులు పాల్గొన్నారు

# శ్రీవాణి ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ విధానంలో మార్పులు చేసిన తితిదే

తిరుమల: శ్రీవాణి ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ విధానంలో తితిదే మార్పులు చేసింది. గతంలో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించింది. శుక్రవారం నుంచి భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు రూ.10వేలు విరాళంతోపాటు, వీఐపీ బ్రేక్ దర్శనం టిక్కెట్‌కు రూ.500 కలిపి ఒకేసారి రూ.10,500 చెల్లించే అవకాశం కల్పించారు. దీనికి సంబంధించిన పేమెంట్ గేట్‌వే లావాదేవీలను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అప్పగించారు. ఇందుకోసం భక్తులు యూపీఐ, డెబిట్, క్రెడిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్‌తో చెల్లింపు చేయవచ్చు.

భక్తుల సౌకర్యార్థం ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న శ్రీవాణి ట్రస్ట్ టికెట్లను తితిదే కరెంట్ బుకింగ్ విధానంలో ఈ సంవత్సరం జనవరి 9 నుంచి ఆన్‌లైన్‌లో జారీ చేస్తున్నారు. కరెంట్ బుకింగ్ కోటా కింద ప్రతిరోజూ 800 టికెట్లను ఏరోజుకారోజు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో టికెట్‌ను విడుదల చేయగా 1o3 భక్తులకు మాత్రమే టికెట్ బుకింగ్ అనుమతి ఇస్తున్నారు. ఒక ఐడీపై ఒకసారి టికెట్ పొందితే వారం పాటు టికెట్ పొందడానికి వీలుపడదు.

# తుజాల్‌పూర్ లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం..

గాయత్రి వార్తలు

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం తుజాల్‌పూర్ గ్రామంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు ఓడి బియ్యం సమర్పించారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సీతారామచంద్రుల ఊరేగింపు కార్యక్రమం కోలాటాల నడుమ కన్నుల వేడుకగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎన్. హెచ్.ఎం. జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కోఆర్డినేటర్స్ సదస్సు..

గాయత్రి వార్తలు




రాష్ట్ర జేఏసీ వ్యవస్థపాక అధ్యక్షుడు డాక్టర్ మహేందర్ రావు పుట్టా, కోర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా కోఆర్డినేటర్లు జిల్లా కమిటీ సభ్యులతో హైదరాబాదులోని కోటి లో గల హెచ్ వన్ హాల్లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుత సమస్యలు, ఉద్యోగుల పరిస్థితులు భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.అనంతరం కమిషనర్ ని, జేడీ ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ వినతి పత్రంలో ముఖ్యంగా ఎన్. హెచ్.ఎం. ఉద్యోగుల సమస్యలు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అలాగే ఉద్యోగులందరికీ 5% ఇంక్రిమెంట్స్ 8% లాయల్టీ బోనస్, ప్రతి నెల ఐదో తారీకు లోపు వేతనాలు వెయ్యాలని ఇంకా ఇతర సమస్యలపై వాటిని పరిష్కారంపై దృష్టి సాధించాలని విన్నవించుకోవడం జరిగినది. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా, త్వరలో ముఖ్యమంత్రి ని కూడా కలిసి రెగ్యులరైజేషన్ సాధించే దిశగా ముందుకు వెళ్లాలని ఎన్ హెచ్ ఎం జేఏసీ నిర్ణయించింది. ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లపల్లి సుమన్ మాట్లాడుతూ. కమిషనర్ ఎన్.హెచ్.ఏం. మహిళ ఉద్యోగస్తులకు 180 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మరియు ఉద్యోగస్తులకు ప్రమాద బీమాకి ,సంబంధించిన జిఓ లను పరిశీలిస్తున్నట్లు ఉద్యోగస్తులకు తెలియజేయడం జరిగింది.

ఎన్ హెచ్ ఎం జేఏసీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేసింది ఈ కార్యక్రమంలో 33 జిల్లాల కోఆర్డినేటర్స్ అలాగే కోర్ కమిటీ మెంబర్స్ డాక్టర్ భరత్, ఎండి గౌస్ పాషా,అలాగ స్టేట్ కమిటీ మెంబెర్స్ అభినందన్ రెడ్డి, నవీన్, ప్రణీత్ సందీప్,నరేష్,రెహమాన్,ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# స్వప్నలోక్ లో ఘనంగా సీతారామ కల్యాణం..

గాయత్రి వార్తలు

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్వప్నలోక్ కాలనీలో కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని స్వప్నలోక్ కార్యవర్గం, కాలనీవాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని ఆలయ అర్చకులు శ్రీహర్ష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ రామనవమి సందర్భంగా శుక్రవారం ఉదయం ఆలయంలో అఖండ నామము, సుప్రభాతసేవ, మూల విరాట్లకు, ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకం, మంగళస్నానం, సహస్రనామార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ, సాయంత్రం పల్లకీ సేవలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వైస్ ఛైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, 11వ వార్డ్ కౌన్సిలర్ రాణి శ్రీనివాస్, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బీబీపేట్ లో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీడి..

గాయత్రి వార్తలు



బీబీపేట్ మండల కేంద్రంలో గురువారం ఏపీడి వామన్ రావు ఉపాధి హామీ పనులు అయినటువంటి చేపల కుంట , మట్టి రోడ్ల నిర్మాణం , నర్సరీ ఆవుల షెడ్డు నిర్మాణం వంటి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కూలీలు సమయపాలన పాటించాలని ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన పని ప్రదేశంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్,బీబీపేట్ సర్పంచ్ ఎదుల సాత్విక సాయినాథ్ బీబీపేట్ మండల ఏపీఓ మండల అధికారులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని శర్వణ కళాశాల పై కఠిన చర్యలు తీసుకోవాలి





**– శర్వణ కళాశాల హాస్టల్ విద్యార్థుల జీవితాలను కాపాడండి**

**– జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం విడిచి పెట్టి ప్రవేట్ విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**– ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు బి.శివకుమార్ డిమాండ్**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

స్థానిక ఏలూరు లో ఉన్నటువంటి శర్వణ కళాశాల విద్యాసంస్థలో చదువుతున్నా విద్యార్థులకు ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తికాకుండానే సెకండ్ ఇయర్ తరగతులు నిర్వహిస్తు వేసవి సెలవులు ప్రకటించకుండా,,, శర్వణ కళాశాల హాస్టల్ విద్యార్థులను ఒక చీకటి గదిలో పెట్టి చిత్రహింసలు పెడుతూ మాకు విద్యార్థులు జీవితాలు ముఖ్యం కాదు మాకు ర్యాంకులే ముఖ్యమంటు విద్యార్థుల జీవితాలతో చావు చలగాటం ఆడుతున్న గాని ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటన్నారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి.శివ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా ఎక్కడ లేని విధంగా శరవణ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్నరని అన్నారు. కనీసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు విద్యార్థులందరు శ్రీరామ నవమి పండుగ జరుపుకుంటుంటే శర్వణ కళాశాల విద్యార్థులకు మాత్రం పండుగ అదృష్టం లేని పరిస్థితి నెలకొంది.ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం గా ఉండడం వాళ్లే విద్యార్థులందరు సమస్యలను ఎదురుకోవాల్సి పరిస్థులు నెలకుంటున్నాయనీ అన్నారు. ఇంటర్ పరీక్షలు పూర్తయిన తర్వాత ప్రభుత్వం ఇచ్చినటువంటి సెలవలను తుంగలో తొక్కి శర్వణ విద్య సంస్థల యాజమాన్యం నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారులు కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ నాయకత్వం గా ఆందోళన చేస్తామని చెప్పారు.

# ఘనంగా శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు

**– ఏలూరు అమీనా పేటలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న జిల్లా అదనపు ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు దంపతులు**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా ఏలూరు అమీనా పేటలోని పోలీస్ క్వార్టర్ వద్ద గల పురాతన శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ పవిత్ర కళ్యాణ మహోత్సవం లో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్య చంద్రరావు తోపాటు సతీమణి సూర్య భవాని కలిసి స్వామివారి కళ్యాణంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు, కళ్యాణాన్ని జరిపించారు.భక్తిశ్రద్ధలతో సీతా రాములకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యాల మోతతో ఆధ్యాత్మిక వాతా వరణంలో కళ్యాణ ఘట్టం కనుల పండువగా సాగింది.కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కళ్యాణ ఉత్సవానికి ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్, ఏ ఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్,ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్, ఆర్ ఐ లు పవన్ కుమార్,సతీష్ ,సిబ్బంది పాల్గొన్నారు.





**– శ్రీ రామ నవమి వేడుకల్లో ఆర్టీసీ విజయవాడ జోనల్ వైస్ చైర్మన్:**

**– శ్రీరామ చంద్రుని దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి**

**– రెడ్డి అప్పల నాయుడు ఆకాంక్ష**

ఏలూరు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పలు రామాలయాల్లో శుక్రవారం శ్రీరామనవమి మహోత్సవాల్లో నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఏపీఎస్ ఆర్టీసీ, విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు రామాలయాల్లో ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో, ఆలయ అర్చక స్వాముల ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అంకురారోపణం, ధ్వజారోహణం వంటి పలు పూజ కార్యక్రమాలు వైఖానస సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ధర్మ స్వరూపుడైనా శ్రీరామచంద్రుడు, సత్యం, న్యాయం, కర్తవ్యం, నిష్ఠలకు ఆదర్శప్రాయుడన్నారు. ఆయన చూపిన మార్గంలోనే నడుచుకుంటూ, సమాజంలో శాంతి సౌహార్దాలను నెలకొల్పడం మనందరి బాధ్యతగా భావించాలి. ఆ శ్రీరామ చంద్ర స్వామి వారి దివ్యమైన ఆశీస్సులతో మన రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, యువ నాయకులు నారా లోకేష్ కృషితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లోను అభివృద్ధి పథంలో సాగుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు వీరంకిపండు, నాయకులు సరిది రాజేష్, రెడ్డి గౌరీ శంకర్, ఎట్రించి ధర్మేంద్ర, బోండా రాము నాయుడు, బెజవాడ నాగభూషణం, జనసేన రవి, కొండల ప్రసాద్ మరియు వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చక స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ఏలూరు అదనపు ఎస్పీ ఎన్. సూర్య చంద్రరావుకి ఎస్పీగా పదోన్నతి

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ గా విధులు నిర్వహిస్తున్న ఎన్. సూర్యచంద్రరావుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాన్-క్యాడర్ ఎస్పీ గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఆయన నిబద్ధత, సుదీర్ఘ అనుభవం,పోలీస్ శాఖలో ఆయన అందించిన విశేష సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం ఈ పదోన్నతిని కల్పించింది.




పదోన్నతి పొందిన ఎన్. సూర్య చంద్రరావుని ఇతర పోలీస్ అధికారులు ఘనంగా అభినందించారు.జిల్లాలోని పలువురు డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు,పోలీస్ అసోసియేషన్ సభ్యులు ఆయనను కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఎస్పీ సూర్యచంద్రరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగిం చిన ప్రభుత్వానికి తనకు అండగా నిలిచిన ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ కి అధికారులకు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు.రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు.జిల్లా పోలీస్ యంత్రాంగం అంతా ఆయనకు లభించిన ఈ పదోన్నతి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# శ్రీకాళహస్తి దేవస్థానానికి రూ.51,111 విరాళం

శ్రీకాళహస్తి, మార్చి 27, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : మునిరత్నం

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించబడుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తుల నుంచి విరాళాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బెంగళూరు నివాసి చిక్కాల యోగేశ్వరరావు రూ.51,111/-లను విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ ~~~ రవి స్వీకరించారు. దాతకు ఆలయ అధికారులు అంతరాలయ దర్శనం కల్పించడంతో పాటు వేద ఆశీర్వచనం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.



*GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,* SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.